నా స్థానంలో ఆమెను తీసుకోవడం నాకేం నచ్చలేదు

– హీరోయిన్ అసహనం

మిగతాది 8లో


తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..



సంపుటి : 23 సంచిక : 117 | ఆదివారం ఏప్రిల్ 13 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల –5


## ‘భూభారతి’పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు: సీఎం రేవంత్



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:

ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతి పోర్టల్‌ను రూపకల్పన చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. భూభారతి పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరణి పోర్టల్ స్థానంలో తీసుకురానున్న భూభారతిని ఈ నెల 14 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ఎంపిక చేసిన 3 మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోర్టల్‌ను అందుబాటలోకి తీసుకురానుంది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్లు సీఎం తెలిపారు. భూభారతి పోర్టల్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు.

## వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



కబురు న్యూస్,దిల్లీ ఏప్రిల్ 12:

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. “ లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి” అంటూ రాసుకొచ్చారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు.. మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక సూచనలు



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:

వేసవికాలం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన వసతులపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతాధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. రోగులు, వారితో వచ్చే సహాయకులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పనిచేయని ఏసీలు, కూలర్లకు దాతల సహకారంతో మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున.. ఫైర్ స్టేషన్‌లతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.



## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

» సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం

» పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

» రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

కబురు న్యూస్,సిద్దిపేట,ఏప్రిల్ 12:

రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది.

మిగతాద్ది 2 లో



2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:

కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులు ఐకెపి సెంటర్లలోనే అమ్ముకోవాలి
- సిరిపిఉరం తాగునీటి సమస్యపరిష్కరిస్తా
- స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడి

కబురు న్యూస్,జనగామ,ఏప్రిల్ 12:



రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని శ్రీహరి అన్నారు..లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమనికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు– చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 2320 రూపాయలు, దొడ్డు రకానికి 2300రూపాయల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉన్న విషయం నా దృష్టికి వచ్చిందని వారం రోజులలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ‘ఒకరు సంచులు మోస్తే.. మరొకరు చెప్పులు మోస్తారు’

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:



రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రెండు ఢిల్లీ పార్టీల్లో ఒకటి సంచుల పార్టీ అయితే, మరొకటి చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు విమర్శలు చేశారు కేటీఆర్.గతంలో కేసీఆర్ నాయకత్వంలో ఏప్రిల్, మే నెలల్లో కూడా మానేరు ఓ సజీవధారగా ప్రవహించదన్నారు కేటీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక చిన్న పర్రె పడితే బద్నాం చేశారని బీజేపీ, కాంగ్రెస్ పై మండిపడ్డారు.ఎస్ఎల్బీసీలో ఎనిమిది చనిపోతే, సుంకిశాల కూలిపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు రాదని ప్రశ్నించారు.భూకంపం వచ్చినా తట్టుకుని నిలబడింది కాళేశ్వరమని, మేడిగడ్డకు ఇప్పటికైనా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ సీయూ భూములపై స్వయానా కుదవ పెడితే.. మరో మంత్రేమో ఏం లేదంటారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మీదీ కాని భూమిని తనఖా పెట్టడం తప్పు కాదా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

– ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం



2 లో

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:

కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ–జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు–? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## మార్పు తథ్యమేనా?.. సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు రియాక్షన్



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 12:

టైమ్ ఎప్పుడు వస్తుందా?. సీఎం రేవంత్‌ను మార్చాలని కాంగ్రెస్ హైకమాండ్ చూస్తోందంటూ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సీఎంను మారిస్తే మళ్లీ అర్హత గల సీఎం దొరకడం కష్టమని.. ఎలిజిబుల్ ఉన్న శ్రీధర్ బాబు సహా మిగతా వారికి వసూల్ చేయడం రాదన్నారు. అందుకే కాంగ్రెస్ హైకమాండ్ వెనక్కి తగ్గుతోందంటూ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.

02



## పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించి బ్లాక్ లిస్ట్ లో పెడతాం: మంత్రి సీతక్క

పనులు చేయకుండా జాప్యం చేసే కాంట్రాక్టర్లను ఉపేక్షించేదిలేదని, వారిని తొలగించి బ్లాక్ లిస్టులో పెడతామని, భవిష్యత్తులో పనులు ఇవ్వమని మంత్రి సీతక్క హెచ్చరించారు.

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. పంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## సంపాదకీయం



## రాణా గుప్పిట కీలక రహస్యాలు!

పదిహేడేళ్ల క్రితం ముంబై మహానగరంలో 10 మంది ఉగ్రవాదులు 78 గంటలపాటు విచక్షణా రహితంగా దాడులకు తెగబడి 166 మంది ప్రాణాలు బలితీసుకున్న ఘోర ఉదంతంలో కీలక కుట్ర దారైన తహవ్వుర్ రాణా ఎట్టకేలకు మన దేశంలో అడుగుపెట్టాడు. రానున్న 18 రోజుల్లో మన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కస్టడీలో అతగాడు ఆ ఘోర ఉదంతానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇస్తాడన్నది చూడాలి. ఆ ఉగ్రవాదులు బాంబులూ, ఇతర మారణాయుధాలతో పాకి స్తాన్‌లోని కరాచీ నుంచి సముద్ర మార్గంలో ముంబై చేరుకుని ఆ నగరంలో అనేకచోట్ల తుపాకు లతో, గ్రెనేడ్లతో చెలరేగిపోయారు.ఆ దాడుల్లో సాధారణ పౌరులూ, కర్కరే వంటి పోలీస్ ఉన్నతాధి కారులూ ప్రాణాలు కోల్పోయారు. తొమ్మిదిమంది ఉగ్రవాదులను భద్రతాదళాలు హత మార్చగా, ఉగ్రవాది కసబ్ పట్టుబడ్డాడు. విచారణానంతరం 2012లో అతన్ని ఉరితీశారు. రాణా వెల్లడించేఅంశాలు మన నిఘా వర్గాల దగ్గరున్న సమాచారంతో ధ్రువీకరించుకోవటానికీ, మరో ఉగ్రవాది, ప్రస్తుతం అమెరికా జైల్లో ఉన్న డేవిడ్ హెడ్లీపై మరిన్ని వివరాలు రాబట్టడానికీ తోడ్పడుతాయి.రాణా అప్పగింత అతి పెద్ద దౌత్యవిజయమని మన ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అటు అమెరికా కూడా ఉగ్రదాడుల్లో హతమైనవారికీ, ఇతర బాధితులకూ న్యాయం చేకూర్చటంలో ఇది కీలకమైన ముందడుగని ప్రకటించింది. కావచ్చు. అయితే కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై చెబుతున్నట్టు 'అతగాడి దగ్గర చెప్పడానికేం లేదు గనుకనే...' అప్పగించారా? రాణా పాత్ర కూడా తక్కువేం కాదు. దాడులకు పక్షం రోజుల ముందు భార్యతో కలిసి ముంబైలో చాలా ప్రాంతాలు వెళ్లి చూశాడు.అతను ఎంపిక చేసిన ప్రాంతాలను హెడ్లీ భార్యాసమేతంగా వచ్చి తనిఖీ కూడా చేశాడు. ఇంచుమించు ఆ ప్రాంతాల్లోనే ఉగ్రవాదుల దాడులు జరిగాయి. రాణా ముంబైతోపాటు ఢిల్లీ, కొచ్చి వంటి నగరాలకు కూడా పోయాడు. 1971 నాటి యుద్ధవీరులకై నిర్మించిన ముంబైలోని జల వాయు విహార్ హౌసింగ్ కాంప్లెక్స్‌లో భార్యతో కలిసి బస చేశాడు. ఆ కాంప్లెక్స్ పేల్చివేతకు అవకాశం ఉందా లేదా చూసుకుని, అసాధ్యమని నిర్ణయించుకున్నాక భారత్ నుంచి వెళ్లిపోయాడని అంటారు.పిళ్లై వాదన పూర్తిగా కొట్టిపారేయదగింది కాదు. ఎందుకంటే ఈ మొత్తం వ్యవహారంలో రాణాతో పోలిస్తే అసలు సిసలు కుట్రదారు డేవిడ్ కోల్మన్ హెడ్లీ. ప్రస్తుతం రాణా అప్పగింత కీలకమైన ముందడుగుగా చెబుతున్న అమెరికా హెడ్లీ విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నది? ఎందుకంటే అతగాడు అమెరికా మాదకద్రవ్య నియంత్రణ విభాగం (డీఈఏ) ఏజెంట్‌గా పని చేశాడు. అదే సమయంలో ఐఎస్ఐకీ, లష్కరే తొయిబా (ఎల్ఈటీ)కీ కూడా ఏజెంట్‌గా ఉన్నాడు. ఇవన్నీ అమెరికా నిఘా సంస్థలకూ తెలుసు. అంతేకాదు... ముంబై మారణకాండ పథక రచన మొదలుకొని అన్ని విషయాలపైనా అమెరికా దగ్గర ముందస్తు సమాచారం వుంది. ఆ సంగతలా వుంచి భారత్‌లో సేకరించిన సమస్త సమాచారాన్నీ, ముంబైకి సంబంధించిన జీపీఎస్ లోకేషన్లనూ హెడ్లీకి రాణా అందించాడు. దాని ఆధారంగానే కొలాబా తీరప్రాంతంలోని బధ్వర్ పార్క్ దగ్గర ఉగ్రవాదులు బోట్లు దిగారు. రాణా ఇచ్చిన సమాచారాన్ని హెడ్లీ పాకిస్తాన్ పోయి అక్కడ ఐఎస్ఐ తరఫున తనతో సంప్రదిస్తున్న మేజర్ ఇక్బాల్ అనే వ్యక్తికి అందజేశాడని ఇప్పటికే మన నిఘా సంస్థలకు రూఢి అయింది. ఉగ్రవాదులకు ఐఎస్ఐ ఇచ్చిన శిక్షణేమిటో హెడ్లీకి తెలుసు. వీటిపై అమెరికా భద్రతా సంస్థలకు క్షుణ్ణంగా తెలిసినా మన దేశాన్ని ముందే ఎందుకు అప్రమత్తం చేయలేదన్న సంశయాలున్నాయి. ఇది బయటపడుతుందన్న ఉద్దేశంతోనే అమెరికా ఏవో సాకులు చెబుతోందన్నది వాస్తవం.

సందేహం లేదు... రాణా కన్నా హెడ్లీ అత్యంత కీలకమైనవాడు. అతను ఎల్ఈటీలో చేరడమే కాక, ముంబై దాడులకు పన్నాగం పన్నిన ఉగ్రవాదులు హాఫీజ్ సయీద్, లఖ్వీల దగ్గర శిక్షణ తీసుకున్నాడు. ముంబై దాడుల సమయంలో దగ్గరుండి చూస్తున్నట్టుగా ఉగ్రవాదులకు ఎప్పటి కప్పుడు ఫోన్‌లో లఖ్వీ ఆదేశాలివ్వటం వెనక హెడ్లీ ప్రమేయం వుంది. తమకు ఏజెంటుగా పని చేసినవాడిని అప్పగించరాదని అమెరికా భావించటం మూరత్వం. అదే పని భారత్ చేస్తే అంగీకరించగలదా? హెడ్లీని అప్పగిస్తే తమ గూఢచార సంస్థల నిర్వాకం బయటపడుతుందని అది సంకోచిస్తున్నట్టు కనబడుతోంది. రాణా అప్పగింత ప్రక్రియ తమ హయాంలోనే మొదలైందని గర్వంగా చెబుతున్న కేంద్ర మాజీ మంత్రి చిదంబరం హెడ్లీ విషయంలో ఎందుకు విఫలమయ్యారో చెప్పాలి. వికీలీక్స్ పత్రాలు ఈ సంగతిని చాన్నాళ్ల క్రితమే వెల్లడించాయి. హెడ్లీ అప్పగింతకు పట్టుబట్టవద్దని అప్పటి మన జాతీయ భద్రతాసలహాదారు ఎంకే నారాయణన్‌ను నాటి అమెరికా రాయబారి తిమోతీ రోమెర్ కోరినట్టు అందులో ఉంది. అలా అడిగినట్టు కనబడకపోతే తమకు ఇబ్బందులొస్తాయని నారాయణన్ బదులిచ్చినట్టు కూడా ఆ పత్రాల్లో ఉంది.హెడ్లీ ఎలాంటివాడో అతని కేసులో 2009లో తీర్పునిచ్చిన అమెరికా న్యాయమూర్తే చెప్పారు. 'హెడ్లీ ఉగ్రవాది. అతని నుంచి ప్రజలను రక్షించటం నా విధి. మరణశిక్షకు అన్నివిధాలా అర్హుడు. కానీ ప్రభుత్వ వినతి మేరకు 35 ఏళ్ల శిక్షతో సరిపెడుతున్నాను' అన్నారాయన. ఎటూ పాకిస్తాన్ తన రక్షణలో సేద తీరుతున్న లఖ్వీ, సయీద్‌లను అప్పగించదు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి
"చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి" అని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

మొదటిపేజీ తరువాయి
కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## మార్పు తథ్యమేనా?.. సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు రియాక్షన్

మొదటిపేజీ తరువాయి
అరవింద్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. రేవంతే ముఖ్యమంత్రిగా ఉంటారని.. ఉండి తీరతారంటూ తేల్చి చెప్పారు. సీఎం రేవంత్ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా.. అవినీతి లేకుండా పరిపాలన చేస్తున్నారన్నారు. "మా పార్టీలో అందరూ సమర్థులే. అరవింద్ ఏ సందర్భంగా మాట్లాడారో తెలియదు. నాకు అరవింద్ చిన్నప్పటి నుండి తెలుసు కాబట్టే నా గురించి అలా అన్నాడేమో. మా పార్టీలో ఎవరికి ఏ పదవి ఇవ్వాలో అంతిమ నిర్ణయం అధిష్టానానిదే" అంటూ శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

"సచివాలయంలో మీనాక్షీ నటరాజన్ ఎలాంటి సమీక్ష నిర్వహించలేదు. ఆమె మమ్మల్ని కలవడానికి సచివాలయానికి వచ్చారు. సచివాలయానికి ఎవరైనా రావచ్చు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కూడా సచివాలయానికి వస్తారు" అని శ్రీధర్‌బాబు చెప్పుకొచ్చారు.

"కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బాధ్యతాయుతంగా పని చేయాలని మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ప్రకృతి కాలుష్యం తరిమి కొట్టాలని, మూసీ పరివాహక ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని ప్రభుత్వం ముందుకు నడుస్తుంది. అభివృద్ధిని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ నేతలు విరోధులుగా మారారు. హెచ్‌యూసీ ప్రభుత్వ భూమి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరికి తెలుసు. తొమ్మిది ఏండ్ల క్రితం రాజస్థాన్‌లో చనిపోయిన జింక పిల్లను హెచ్‌సీయూలో చనిపోయినట్లు చూపించారు. ఏనుగులు హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు ఏఐ ద్వారా చూపించారు. సోషల్ మీడియాను ఉపయోగించుకొని మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు" అని శ్రీధర్‌బాబు ధ్వజమెత్తారు.

## పనిచేయని కాంట్రాక్టర్లను తొలగించి బ్లాక్ లిస్ట్ లో పెడతాం: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి
ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మిషన్ భగీరథ, రూరల్ రోడ్ల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులపై ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారం చేస్తే అధికారులు స్పందించి వివరణ ఇవ్వాలని సూచించారు. త్వరలోనే రోడ్లన్నీ పూర్తి చేస్తామని చెప్పారు.అంగన్వాడీలలో మెరుగైన సౌకర్యాలు, బలోపేతం చేయడంపై చర్చించినట్లు తెలిపారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా అంగన్వాడీలలో యూనిఫాం ఇస్తున్నామని అన్నారు. పిల్లలకు ఇచ్చే బాలామృతంలో మార్పులు తీసుకువస్తామని చెప్పారు. వివిద రకాల ఐటమ్స్ తో పౌష్టికాహారం అందేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు

- వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు
- వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు.

# హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ

- కమాండ్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాల ద్వారా వీక్షన...
- 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు...





**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 12 :** నిజామాబాద్ నగరంలో హనుమాన్ శోభాయాత్ర బందోబస్తు ఏర్పాట్లను పోలీసు కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షించారు. శనివారం నగరంలోని నీలకంఠేశ్వర్ దేవాలయం నుండి ఆర్ఆర్ చౌరస్తా వరకు గల జరిగే శోభయాత్రను సీసీ పర్యవేక్షించారు. కంఠేశ్వర్ వద్ద నుంచి ప్రారంభమైన శోభయాత్రలో సీపీ పాల్గొని పోలీసు అధికారులకు, సిబ్బందికి బందోబస్తుపై సలహాలు, సూచనలు ఇచ్చారు. బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని,ఎవరు కూడా ఎక్కడ కూడా ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎలాంటి రూమర్సులను నమ్మకూడదని,శోభయాత్ర పూర్తిగా సీసీ కెమెరాల నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో ఏర్పాటు చేసినటువంటి దాదాపు 225 సీసీ కెమెరాల ఫుటేజ్ విభాగము ద్వారా హనుమాన్ శోభయాత్రను వీక్షించారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 12** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై శనివారం ఉద్యోగ ఉపాధ్యాయుల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐదు బకాయి డీఏలు, పిఆర్సి, హెల్త్ కార్డు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ మొదలగు 57 సమస్యలను చైర్మన్ నరాల వెంకటరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓపియాస్ ను ప్రవేశపెట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటరెడ్డి, కార్యదర్శి దేవేందర్, కుశాల్, నాగరాజు, సాయి రెడ్డి ,హనుమంత్ రెడ్డి, చింతల లింగం, విట్టల్ రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర...








**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 12..** బోధన్ పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి విజయయాత్ర ప్రారంభించారు. నిర్వహించే వీర హనుమాన్ విజయయాత్ర మారుతి మందిరం నుండి కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు.ముందుగా మారుతి మందిరంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ వేద మంత్రోచ్చరణాల నడుమ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెహన్ రెడ్డి, శ్రీ చక్రేశ్వర శివ, మారుతి మందిరాల చైర్మన్లు హరికాంత్ చారి, గుండేటి శంకర్, నాయకులు తూము శరత్ రెడ్డి, అంకు దాము, కోటేశ్వరరావు, వినోద్, హరికృష్ణ, హనుమాన్ మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

# కోనాపూర్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 12**



బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పాటి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు. అనంతరం ఆలయ ఆవరణలో మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ్ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఈ ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి







- అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్...

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఏప్రిల్ 12 :** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారునవీపేట్ మండలం నాగేపూర్,నిజాంపూర్,నాలేశ్వర్, నవీపేట్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం సందర్శించారు.రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి,కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు.కాంటా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని రైతులకు సూచించారు.కాగా,నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

# బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్ట్



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 12 :** ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం నగరంలోని లతీఫ్ కాలనీకి చెందిన షేక్ ఆసిఫ్ అలీ గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ సురేష్ కుమార్, ఆరో టౌన్ ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో అర్సపల్లి బైపాస్ రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంకులో వ్యక్తిని అరెస్ట్ చేశారు. అప్పటికే నిందితుడు ఆన్ లైన్ లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా తాను ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహించడానికి నిజామాబాద్ లో కొంత మంది యువకులకు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మాయ మాటలు చెప్పి వారితో ఆన్ లైన్ లో డబ్బులు వసూలు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ ఆడించేవాడినని ఆసిఫ్ అలీ ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సురేష్ కుమార్ తెలిపారు.

# బోధన్ లో వైభవంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు...

**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 12..**



బోధన్ పట్టణంలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా పట్టణంలోని మారుతీ మందిరంలో, చావిడి వద్ద గల అతిపురాతనమైన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో, బ్రాహ్మణ గల్లీ లోని దక్షిణ ముఖి హనుమాన్ మందిరంలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్, ఉదయ్ శర్మ, రాము మహారాజ్ ల వేద మంత్రోచ్చారాణాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజాము నుండి భక్తులు ఆలయాలలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ వెంకటనారాయణ, శివాలయం చైర్మన్ హరికాంత్ చారి, మారుతీ మందిరం చైర్మన్ గుండేటి శంకర్, ఈఓ రాములు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలకు విచ్చేసిన భక్తుల కొరకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి గమరపేట శ్రీను, కార్యదర్శులు సంగ్రామ్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాస్టల్ కు ఎంపికైన సురేష్



- జిల్లా కబడ్డీ సంఘం నగదు స్పోర్ట్స్ కిట్ అందజేత...

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,ఏప్రిల్ 12 :** ఇందల్వాయి తాండకు చెందిన బానోతు సురేష్ హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా హాస్టల్( కబడ్డీ)కి ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య,గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారుడికి అధ్యక్షులు 5000 రూపాయలు నగదుతో పాటు స్పోర్ట్స్ కిట్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ పాల్గొన్నారు .

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఏసీపీకి వినతి



**కబురు న్యూస్,నిజామాబాద్ ఏప్రిల్ 12 :** ఈ నెల 14న నగరంలోని వర్ని చౌరస్తా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని వర్ని రోడ్డు మాల సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ ఏసిపి కి, రెండో టౌన్ ఎస్సై కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి సానుకూలంగా స్పందిస్తూ జయంతి ఉత్సవాలు జరుపుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు, సోమవారం ఉదయం 9 గంటలకు పంచశీల పథకావిష్కరణ, సాయంత్రం 6 గంటలకు జయంతి ఉత్సవాల సందర్భంగా సమావేశం ఉంటుందని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రామచంద్ర గైక్వాడ్, ముత్యాల మారుతి తెలిపారు.

# భవిష్యత్తు లక్ష్యాలను బాల్యంలోనే నిర్దేశించుకోవాలి

**కబురు న్యూస్,(మంచిర్యాల బ్యూరో) ఏప్రిల్ 12:**
విద్యార్థిని, విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను బాల్యంలోనే నిర్దేశించుకోవాలని ప్రముఖ శాస్త్రవేత్త, లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థి డాక్టర్ ముంజం శంకర్ రావు సూచించారు. జిల్లాలోని లక్షెట్టిపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం పీఎంశ్రీ పథకంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేయబడిన ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో పలు అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ రావు మాట్లాడుతూ, ముందుగా తాను చదువుకున్న



ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గురించి, తనకు విద్యాబోధన చేసిన గురువుల గురించి వివరించారు. నిరుపేదరికం నుండి కోట్ల రూపాయలు సంపాదించే స్థాయికి ఎదగడానికి, వివిధ సందర్భాల్లో ఎన్నో అవార్డులు, రివార్డులు పొందడానికి తన పాఠశాల విద్య ఎంతగానో దోహదపడిందని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకుని, వాటిని సాధించడానికి, అవసరమైతే రోజుకు 18 గంటలు శ్రమించాలన్నారు. భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి అనేక రకాల కోర్సులు వివిధ యూనివర్సిటీలలో అందుబాటులో ఉన్నాయని, వాటిని



అందిపుచ్చుకోవడానికి విద్యార్థుల బాధ్యత అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ కెరీర్ గైడ్స్ గురించిన అనేక అంశాలను, వివిధ కోర్సులను ఏ విధంగా చదువుకోవాల్సి ఉంటుందనే అంశాలను సవివరంగా వివరించారు. అనంతరం గంటన్నర పాటు విద్యార్థినీలతో ముఖాముఖి నిర్వహించి, విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీలత, ఉపాధ్యాయినులు హెచ్ శ్రీలత, ఇతర ఉపాధ్యాయినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం



**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 12**
బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్, పాత బాన్సువాడ, మండలంలోని దేశాయిపేట్ తదితర గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా జరుగుతున్న వేడుకల్లో ఎమ్మెల్యే, వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్ని మండలంలోని బెల్య నాయక్ తండాలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాసక్ జిల్లా అధ్యక్షులు బధ్య నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నాగులగామ వెంకన్న గుప్తా,పిట్ల శ్రీధర్, నార్ల రవీందర్,ఎజస్,నార్ల ఉదయ్, లింగమేశ్వర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నస్పూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

**– బిజెపి జిల్లా నాయకుడు రఘునాథ్ వెరబెల్లి**

**కబురు న్యూస్, ఏప్రిల్ 12 (మంచిర్యాల బ్యూరో):–**
జిల్లాలోని నస్పూర్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన జిల్లాలోని నస్పూర్ పట్టణంలోని సీతారాంపల్లి లో నిర్వహించిన బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక రేషన్ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారాంపల్లిలో ముఖ్యంగా డ్రైనేజీ, త్రాగునీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో వేలకోట్ల రూపాయలు ఆదాయం




ఉన్నప్పటి ఈ ప్రాంతం అభివృద్ధి మాత్రం చెందడం లేదని ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల పించన్ల పెంపు, మహిళకు 2,500 రూపాయలు, విద్యార్థినీలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం వంటి అనేక హామీలు ఇచ్చి, పేద ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వెంటనే నస్పూర్ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మౌలిక



సదుపాయాలు కల్పించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల అశోక్ వర్ధన్, జీవి ఆనంద్ కృష్ణ, సత్రం రమేష్, పానుగంటి మధు, మిట్టపల్లి మొగిలి, ఈర్ల సదానందం, కుర్రె చక్రి, పొనవేని సదయ్య, ఆకుల నరేందర్, జాడీ తిరుపతి, మద్ది సుమన్, మాడిశెట్టి మహేష్, కట్కూరి తిరుపతి, దేవేందర్, చల్ల విక్రమ్, రాచకొండ సత్యనారాయణ, గొల్ల మహేందర్ లు పాల్గొన్నారు.

# హిందూ వాహిణి ఆధ్వర్యంలో మహిళల బైక్ ర్యాలీ...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 12..**
బోధన్ పట్టణంలో మహిళలు బైక్ ర్యాలీ నిర్వహించారు. శనివారం హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని హిందూ వాహిణి ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొత్త బస్ స్టాండ్ చేరుకుని తిరిగి పోస్ట్ ఆఫీస్, మారుతి మందిరం వరకు జై శ్రీ రామ్, జై హనుమాన్ నినాదాలు చేస్తూ మహిళలు బైక్ ర్యాలీ చేపట్టారు.

# ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**కబురు న్యూస్, ఏప్రిల్ 12 (మంచిర్యాల బ్యూరో):–**
జిల్లాలో ఏప్రిల్ 14న డా, బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా, బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఏప్రిల్ 14వ తేదీన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లు-భవనాల



శాఖ ఆధ్వర్యంలో హెలిప్యాడ్, పరిసరాలు, వాటరింగ్ పనులు చేపట్టాలని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి, మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్ల సమన్వయంతో ప్రొటోకాల్ చేపట్టాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిలాఫలకాల ఏర్పాట్లు, ఆహ్వాన పత్రికల చర్యలు తీసుకోవాలని, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. వేడుకలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో సామూహిక హనుమాన్ చాలీసా పారాయాణం...



**కబురు న్యూస్, బోధన్ ఏప్రిల్ 12..**
బోధన్ పట్టణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని శనివారం పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పాత బస్ స్టాండ్ లో పెద్ద ఎత్తున భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.



# వెంకటాపూర్ లో బిజెపి గావ్ చలో

## హాజరైన జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**కబురు న్యూస్, మందమర్రి ఏప్రిల్ 12:–**

బిజెపి పార్టీ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న గావ్ చలో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు గావ్ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి పాఠశాల ఆవరణలో



స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి వంజరి వెంకటేష్,



నాయకులు దేవరనేని సంజీవరావు, శివకృష్ణ, వంశీ గౌడ్, పెంచాల రంజిత్, సలేంద్ర శ్రీనివాస్, దారవేణి రవికుమార్, కర్రె రాజయ్య, సిద్ధం లచ్చన్న, రాజేష్ నాయక్, బానోతు శ్రీనివాస్, లచ్చన్న, గంజి రాజేష్, జుంబిడి దిలీప్, నామసాని శేఖర్, సిద్ధం శ్రీనివాస్, దుర్గం రాజయ్య, దుర్గం శ్యామ్, ఐదెల మారుతి, కుడిమడుగుల రమేష్ లు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలను పెంచుతున్న వ్యక్తి అరెస్టు

**కబురు న్యూస్, మందమర్రి ఏప్రిల్ 12:–**
పట్టణంలోని దీపక్ నగర్ ప్రాంతంలోని ఒక ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్న యువకుడిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్, డిఐజి, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ల ఉత్తర్వుల మేరకు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డిల ఆదేశాలతో పట్టుకున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన మైనర్ యువకుడు (16 సంవత్సరాల 8 నెలలు) తన ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి వెళ్లి, ఆ ఇంటిని తనిఖీ చేయగా, ఇంటి వెనకాల 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయని తెలిపారు. వెంటనే ఆ మొక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని, ఆ బాలుడిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు పెంచుతున్నట్లు, అదేవిధంగా తాగుతున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ఇల్లందకుంట బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం...

# చలివేంద్ర ప్రారంభం

కబురు న్యూస్, ఇల్లందకుంట ఏప్రిల్ 12

1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సహకారంతో. అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు,నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా



భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది



భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహిస్తున్న చలివేదిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు,ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్, బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే సర్కార్ లక్ష్యం..

- మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు..
- ఈ- ఆటో డ్రైవింగ్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

కబురు న్యూస్,శంకరపట్నం ఏప్రిల్ 12

మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగానే మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు







ప్రయాణం వల్ల మహిళలకు మేలు చేకూరిందని, ప్రయాణాలకు అయ్యే ఖర్చు ఇప్పుడు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు.ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలు కోసం వారికి పెట్టుబడి సాయమందిస్తామన్నారు. మహిళలు టీవీ సీరియళ్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో ఉపాధి పొందాలన్నారు. ఈ-ఆటోల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు.రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇవ్వగా ఇప్పుడు డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి వివరించారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి అన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని

కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 12

ఈనెల 21 ,22 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంపీడీవో కార్యాలయం ముందు దీక్షలు నిర్వహించినట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారులి

ఒక్కో గ్రామపంచాయతీలో రెండు నెలలు నుండి , ఆరు నెలల వరకు, ఒక్కో గ్రామపంచాయతీలో 8 నెలలు కూడా వేతనాలు పెండింగ్ ఉన్నాయి.

ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించి వారి ఇబ్బందులను తోలగించాలి, కుటుంబాలు గడవలేని పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు



పడుతున్నారని ప్రభుత్వం ఏర్పాడీ 15 నెలలకావస్తున్న, అనేక మార్లు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి కమిషనర్ కు కార్మికుల సమస్యలు విన్నవించినప్పటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని శనివారం రోజున హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ లో కార్మికులను కలుసుకొని పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం కేవలం మీడియా ప్రకటనలు, వరకే పరిమితమవుతుందని, ఎన్నికల ముందు ఇచ్చినట్లుగా, పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని, లేనట్టయితే కార్మికులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మండల గ్రామ పంచాయతీని అధ్యక్షులు గుగ్గిళ్ళ రాములు, జిల్లా కమిటీ సభ్యులు శనిగరపు కొమురయ్య, కార్మికులు తిరుపతి, అవినాష్, మనక్క, సరోజన, పోచక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఆనంద్..

కబురు న్యూస్, శంకరపట్నం ఏప్రిల్ 12

సీనియర్ పాత్రికేయుడు బుర్ర రాజు కుటుంబాన్ని శనివారం తెలంగాణ ఆహార భద్రత కమిషన్ సభ్యులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చీఫ్ అడ్వైజర్ ఓరుగంటి ఆనంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం సీనియర్ పాత్రికేయుడైన బుర్ర రాజు తల్లి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా రాజు కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతి



వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, శంకరపట్నం మండల అధక్షుడు సీనియర్ జర్నలిస్టు దేవునూరి అంకుస్, తెలంగాణ ఉద్యమకారులు చెరుకు వెంకటేశం, ఓదెల సాగర్ ,రాజు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగ, పులిహోర పంపిణీ

కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 12:

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని లక్ష్మీ నగర్ యూత్ ఆధ్వర్యంలో 50వ డివిజన్ పరిధిలో మజ్జిగ పంపిణీ, పులిహోర పంపిణీ కార్యక్రమం వర్తక వ్యాపార సంఘం కూడలి (లక్ష్మీ నగర్) లో ఏర్పాటు చేశారు.



కార్యక్రమానికి 50వ డివిజన్ కార్పొరేటర్ తిరుపతి హాజరై ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం హర్షనీయమని, గత 12 సంవత్సరాలుగా చేస్తున్న ఈ నిర్విరామ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీని కొనియాడారు. కార్యక్రమంలో సుధీర్, రాకేష్, శివ, ముఖ్యులుగా ఉంటూ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడం హర్షనీయమని ప్రజలు కొనియాడారు.

## ఖనిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 12:



రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపును రామగుండం నియోజకవర్గం, జిల్లా కాంగ్రెస్ శాఖ స్వీకరించింది. ఈ సందర్భంగా రామగుండంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ఎమ్మెల్యే ఏం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదని, ప్రతి భారత పౌరుడి బాధ్యత అన్నారు. అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం విభజించి పాలించు తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తోందని, సామాన్యుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ ధనవంతులకే మద్దతు ఇస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాటం చేయాలని, సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం విలువలను కాపాడుకుంటూ, బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, మహిళ నాయకురాలు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయాల్లో ఎమ్మెల్యే పూజలు

కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 12:

హనుమాన్ జయంతి పురస్కరించుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాలయాలలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సందర్శించి ప్రాంతీయ పూజలు



చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హనుమంతుని ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకుర్ మాట్లాడుతూ రామగుండం ప్రజలపై ఆంజనేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్నదానం నిర్వహించి, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇందులో స్థానిక కార్పొరేషన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ త్రింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

కబురు న్యూస్,గోదావరిఖని ఏప్రిల్ 12:

పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని జనగామ మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీ త్రింగేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం పురస్కరించుకుని



పర్వదినాన శ్రీ త్రిలింగేశ్వర స్వామి వారికి రుద్రాభిషేక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన కుటుంబ సభ్యులతో సహా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నానని, ప్రజల సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అంతేగాక, నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రతి ఒక్కరి సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి కి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ....

**కబురు న్యూస్, కరీంనగర్ ఏప్రిల్ 12:**

**- దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....**
**- కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.**
**- ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను కామారెడ్డి లో ఓడ గొట్టింది బిజెపియే.**
**- బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం..**
**- బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిండు...**
**- కాంగ్రెస్ ముక్త్ భారత్ ... కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం పోరాటం....**
**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**





భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని . విమర్శించారు . 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు , 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే శ్రీనన్నారు. దేశం మొత్తానికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని , బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం , ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు . నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు . 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు . ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాజీలేని పోరాటం కొనసాగిస్తూ , దేశంలోని 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి రషీద్ సేవలు మరువలేనివి...



**కబురు న్యూస్,-హుజురాబాద్ ఏప్రిల్ 12:**
హుజరాబాద్ మండలంలోని చిన్న పాపయ్యపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న మహమ్మద్ రషీద్ సేవలు మరువలేనివని గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది అన్నారు. ప్రత్యేక అధికారిగా పనిచేస్తూ కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పై వెళ్లిన మహమ్మద్ రషీద్ ను పంచాయతీ కార్యాలయం లో శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సత్వరమే పనులు చేపట్టారని కొనియాడారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బంది వేతనాలను సకాలంలో మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఇల్లందుల సంపత్, సిబ్బంది రొంటాల ప్రభాకర్, సాంబయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సదానందం, మొలుగూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


## నాసాలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ...



**కబురు న్యూస్,-హుజురాబాద్ ఏప్రిల్ 12:**
హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో జాతీయస్థాయిలో రెండవ బహుమతి పొందారు. వీరిని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మెడల్స్, సర్టిఫికెట్స్ తో అభినందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ... విద్యార్థులు ఈ విధంగానే అన్ని రంగాల్లో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నాసా ప్రతి సంవత్సరం నిర్వహించే ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్లో మా పాఠశాల విద్యార్థులు విజువల్, అనిరుద్, బిందు, హర్షిత్, భరద్వాజ్ యశస్విని, శరణ్య టీం స్పేస్ లో జీవించడం ఎలా అనే అంశం పైన చేసిన కొలంబ అనే ప్రాజెక్టు రెండో బహుమతి గా జాతీయస్థాయిలో సెలెక్ట్ కావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, శ్రీనివాస్, వినీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు నాయకులు

**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 12**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఏప్రిల్ 6, 1980న ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అదే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం. ప్రజల ఆశయాలకు ప్రతిరూపంగా, దేశ భవిష్యత్తును నూతన దిశగా నడిపించాలనే సంకల్పంతో ఆవిర్భవించి, అంచెలంచెలుగా ఎదుగుతూ, దేశవ్యాప్తంగా విస్తరించింది. ఈ రోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా చరిత్రకెక్కింది. 1951లో శ్యామప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో జాతీయవాద సిద్ధాంతంతో ఏర్పడ్డ జనసంఘ్ దేశ సమగ్రతకు పెద్దపీట వేస్తూ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రబోధించిన ఏకాత్మ మానవవాదాన్ని తారకమంత్రంగా ప్రజలలో పని చేసింది. ఇందిరా గాంధీ నియంతృత్వ ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసి జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలోని జనతా పార్టీలో జనసంఘ్ విలీనమైంది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా బిజెపిగా ఆవిర్భవించింది.పార్టీ ఆవిర్భవించిన స్వల్ప కాలంలోనే జాతీయ పార్టీగా గుర్తింపు పొందింది. 1984 లోక్సభ ఎన్నికల్లో ఓట్ల శాతం పరంగా దేశంలో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1989లో 86 సీట్లు, 1991లో 116 సీట్లు సాధించి దేశ రాజకీయాల్లో బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగింది. 1996 ఎన్నికల్లో దేశంలో అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించినా, నైతిక విలువలకు పెద్దపీట వేసి అధికారానికి దూరమైంది. 1998, 1999 సార్వత్రిక ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్పేయి గారి నాయకత్వంలో అతిపెద్ద పార్టీగా అవతరించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.



**బిజెపి పాలనలో అభివృద్ధి**

గత 45 ఏళ్ల ప్రయాణంలో కార్యకర్తల త్యాగం, శ్రమ, సేవాభావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఈ ప్రయాణంలో 6 సంవత్సరాలు అటల్ బిహారీ వాజ్పేయి గారి నేతృత్వంలో, ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేశాయి.
అటల్ బిహారీ వాజ్పేయి పాలనలో అణు పరీక్షలు, టెలికాం రంగంలో సంస్కరణలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మద్దతుతో అభివృద్ధిని పట్టాలెక్కిస్తూనే, సంక్షేమానికి పెద్దపీట వేశారు. వాజిపేయి వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నరేంద్ర మోదీ పాలనలో దేశాభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. దేశం కోసం, ప్రజల కోసం అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, తాజాగా వ సవరణ చట్టం అందులో కొన్ని, కోవిడ్ విపత్తును ఎదుర్కొన్న విధానంలో, వాక్సినేషన్లో దేశం అనుసరించిన విధానాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయి.
వాజ్పేయి హయాంలో రహదారులు, రైల్వే లైన్లు, జల రవాణాలో దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులకు బీజం పడింది. తర్వాత నరేంద్ర మోదీ నేతృత్వంలో గత 11 ఏళ్లలో మౌలిక వసతుల కల్పనలో దేశంలో అద్భుతంగా పురోగమించింది. రోడ్లు, రైల్వేలు, మెట్రో, విమానాశ్రయాలు గణనీయంగా అభివృద్ధి చెందాయి. ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, హర్ ఘర్ జల్, ముద్రా, అయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకొచ్చాయి. కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు కేటాయిస్తూ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారు. అమృత్ భారత్ ద్వారా పట్టణాలనూ, అభివృద్ధి చేస్తున్నారు. నేడు ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచింది. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనేది కేవలం నినాదం కాదు దేశాభివృద్ధికి మార్గదర్శకం. నేడు, ప్రపంచ దేశాలు భారత్ నాయకత్వాన్ని కోరుకునే స్థాయికి చేరుకున్నాం..

**తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకారం**

తెలంగాణ అభివృద్ధికీ మోదీ ప్రభుత్వం గణనీయంగా కృషి చేస్తోంది. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీను పునః ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు. రాష్ట్ర రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, యాంత్రీకరణ, మద్దతు ధర, కిసాన్ సమ్మాన్ నిధి సాయం, బీమా, రుణాలు అందుబాటులోకి తీసుకొచ్చి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. నిజామాబాద్లో పసుపు బోర్డు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున జాతీయ రహదారులు, రైల్వే లైన్లు నిర్మించి రాష్ట్రంలో రవాణా సదుపాయాలు మెరుగుపర్చారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి మార్గం సుగమం చేశారు. రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్, ఎయిమ్స్, టెక్స్టైల్ పార్క్ సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, ప్రపంచ వారసత్వ సంపదలో రామప్పకు స్థానం కల్పించడం వంటి అనేక చర్యలు తెలంగాణ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నాయి. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వెచ్చించింది.
కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన సహకారాన్ని ప్రజలకు వివరించడానికి ఏప్రిల్ 10, 11, 12న గావ్ చలో బస్తీ చలో పేరుతో ప్రతి బిజెపి నాయకుడు ప్రజల వద్దకు వస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరిస్తారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్.........పాదయాత్ర.....

**కబురు న్యూస్,జమ్మికుంట ఏప్రిల్ 12**
జమ్మికుంట పట్టణం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 12-04-2025 ఉదయం 9 గంటల నుండి జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తా లో అంబెడ్కర్ విగ్రహం కు పువ్వుల మాల వేసి ( మోత్కులగూడెం ) 9,10 మరియు 11 వార్డులలో పాదయాత్ర నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మోలుగూ రి సదయ్య, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాని,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్. చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజి సర్పంచ్ పొనగంటి మల్లయ్య, టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రేణుక-శివకుమార్,మండల యూత్ అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, మాజి కౌన్సెలర్ పొనగంటి రామ్, బిట్ల మోహన్,సాయిని రవి, నాగేందర్, పొనగంటి రవి, ఎగ్గాని శ్రీనివాస్, నరిగే సుమన్, పొనగంటి విష్ణువర్ధన్, తోట స్వప్న,మోలుగురి సతీష్, నాగేంద్ర చారీ, ఉడుగుల మల్లయ్య,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్, రాజాకొమురయ్య,పొనగంటి కుమార్,ముద్దామాళ్ళ రవి, దొడ్డె సదానందం, చందుపషా, మడిపల్లి అశోక్, తిరుపతి శ్రీనివాస్, దేశిని శ్రీనివాస్, పాతకాల అనిల్,,దాదాపు ఈ యాత్రలో వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాలుగొని విజేయవంతం చేసినారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,జమ్మికుంట పట్టణ,మండల, ,మహిళా కాంగ్రెస్,అనుబంధ సంఘాల కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ ఎస్ టి సెల్ బీసీ సెల్, కిసాన్ సెల్ నాయకులు పాలుగొని పాదయాత్ర ను విజయవంతం చేసినారు.



# వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా వలస సుధీర్, రమాకాంత్







వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది వలస సుధీర్, ప్రధాన కార్యదర్శిగా డి.రమాకాంత్ లు ఎన్నికయ్యారు. శుక్రవారం హోరా హోరీగా జరిగిన బార్ ఎన్నికల్లో వలస సుధీర్ సమీప అభ్యర్థి ఆనంద్ మోహన్ పై 48 ఓట్ల భారీ మెజార్టీతో అధ్యక్షునిగా గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా రమాకాంత్ సమీప అభ్యర్థి నాగేంద్ర చారిపై 75 ఓట్ల మెజారిటీతో గెలిచారు. జాయింట్ సెక్రటరీగా ఎ శ్రీధర్ సమీప అభ్యర్థి కమలాకర్ పై 86 ఓట్ల మెజారిటీతో, మహిళా జాయింట్ సెక్రటరీ గా శశిరేఖ సమీప అభ్యర్థి గోపికరాణి పై 96 మెజారిటీతో గెలిచారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా శివప్రసాద్, కోశాధికారిగా సిరిపురం అరుణ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నాలుగు అభ్యర్థిత్వాలకు ఆరుగురు పోటీ పడగా జె రవి, మర్రి రాజు, జె రవి, ఎం మహేందర్, ఎం మేఘనాథ్ లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జైపాల్, లైబ్రరీ కార్యదర్శిగా కిషోర్ కుమార్, సీనియర్ కార్యనిర్వాహక సభ్యునిగా సిరబోయిన శ్రీనివాస్, సురేష్, మహిళా కార్యనిర్వాహక సభ్యులుగా నిర్మలా జ్యోతి, అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ఫలితాలను ముఖ్య ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది చిదంబర్ నాథ్, తాబేటి శ్రీధర్ లు ప్రకటించారు

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి .

**- ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి .**
**- ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ**
**- గోదావరిఖని చౌరస్తా లో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్, 2025 నా నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శనివారం రోజు నాడు ఆవిష్కరించారు.**



ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుకవ మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ యం ఎల్ ఏ ,కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ యం ఎల్ ఏ గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ప్రధాన కార్యదర్శి . రాజన్న ఆదివాసి హక్కుల పోరాట సాధన కమిటీ కన్వీనర్ ముని మడుగుల. మల్లన్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీపతి రాజగోపాల్,IFTU. రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్. విరసం నాయకులు , బాలసాని రాజన్న, పిట్టల వెంకటి మాల సంఘం గౌరవ అధ్యక్షులు, సంబోధి మల్లయ్య కే నరసయ్య యు. కొమురయ్య. ఎన్. నరేష్. జి వెంకటేశ్వర్లు. లింగన్న. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం. రాయపోచం తదితరులు పాల్గొన్నారు. ఉద్యమాభివందనాలతో మునిమడుగుల. మల్లన్న ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ

# 'పద్మ' అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కబురు న్యూస్,న్యూఢిల్లీ ఏప్రిల్ 12.



పద్మ అవార్డులు-2026 నామినేషన్ల ప్రక్రియను హోం మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న ఈ పురస్కారాలకు 2025 జులై 31 లోపు నామినేషన్లు, సిఫార్సులను పంపాలని శుక్రవారం ఓ అధికార ప్రకటనలో పేర్కొంది. వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ https://awards.gov.in లో స్వీకరిస్తామని తెలిపింది. ఏటా ప్రదానం చేసే పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటిగా నిలుస్తాయి. మరిన్ని వివరాలు హోం మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ https://mha.gov.in లో, పద్మ అవార్డుల పోర్టల్ https://padmaawards.gov.inలో అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# తత్కాల్ బుకింగ్ టైమింగ్స్ మార్పు నిజమేనా? కేంద్రం క్లారిటీ

కబురు న్యూస్, న్యూఢిల్లీ, ఏప్రిల్ 12.



రైలు టికెట్ల తత్కాల్ బుకింగ్ వేళలు మారనున్నట్లు వస్తోన్న వార్తలపై కేంద్రం స్పందించింది. ఆ వార్తలు నిజం కాదని తేల్చి చెప్పింది. ఇలాంటివి నమ్మొద్దంటూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. భారతీయ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ టైమింగ్స్‌లో మార్పు జరిగిందని.. కొత్త నిబంధనలు ఏప్రిల్ 15 నుంచి అమలులోకి రాబోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. దీన్ని నమ్మి కొన్ని వార్తా ప్రచురణ సంస్థలు సైతం దీనిపై కథనాలు ప్రచురించడంతో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ఈ అంశంపై క్లారిటీ ఇచ్చింది."ఏప్రిల్ 15 నుంచి తత్కాల్ బుకింగ్ సమయాలు మారుతాయని సోషల్ మీడియాలో ఒక ఫొటో సర్క్యులేట్ అవుతోంది. అది పూర్తిగా అవాస్తవం. ఏసీ, నాన్ ఏసీ తరగతులకు తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ బుకింగ్‌లో ప్రస్తుతం ఉన్న సమయాల్లో ఎలాంటి మార్పునూ ప్రతిపాదించలేదు. ఏజెంట్లకు అనుమతించిన బుకింగ్ సమయాలూ మారవు" అని పేర్కొంది.

# యూదు వ్యతిరేక పోస్టులు పెడితే.. వీసా రద్దు!

కబురు న్యూస్, న్యూఢిల్లీ ఏప్రిల్ 12.

యూఎస్ పౌరసత్వ, వలసల విభాగం (యూఎస్‌సీఐఎస్) యూదు వ్యతిరేక పోస్టులు పెట్టేవారికి వీసా ఇవ్వకుండా, శాశ్వత నివాస అనుమతులు రద్దు చేయాలని హెచ్చరించింది. ఇదే సమయంలో, వీసా దరఖాస్తుదారుల కోసం డీఎస్-160 ఫారం సమర్పణ తప్పనిసరిగా చేయాలని నిర్ణయించింది.

**శాశ్వత నివాసానికి అనుమతులూ నిరాకరిస్తాం.. యూఎస్‌సీఐఎస్ ప్రకటన**

**విద్యార్థి వీసా, గ్రీన్‌కార్డు దరఖాస్తుదారులకు హెచ్చరికలు**

సామాజిక మాధ్యమాల్లో యూదు వ్యతిరేక పోస్టులు పెట్టేవారికి వీసాలు మంజూరు చేయబోమని అమెరికా స్పష్టం చేసింది. ఈ నిబంధన తక్షణమే అమలులోకి వస్తుందని అమెరికా పౌరసత్వ, వలసల విభాగం (యూఎస్‌సీఐఎస్ ) అధికారికంగా ప్రకటించింది. విద్యార్థి వీసాతోపాటు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేవారి సోషల్ మీడియా ఖాతాలను జల్లెడ పడతామని, యూదు వ్యతిరేక కంటెంట్ పోస్టు చేసేవారికి వీసా నిరాకరిస్తామని ఇమిగ్రేషన్ అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే అమెరికాలో ఉంటున్నవారు ఇటువంటి చర్యలకు పాల్పడితే వారి శాశ్వత నివాస అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. హమాస్, లెబనాన్ హెజ్‌బొల్లా, యెమెన్ హూతీ తిరుగుబాటుదారులతో సహా ఉగ్రసంస్థలుగా అమెరికా వర్గీకరించిన మిలిటెంట్ గ్రూపులకు మద్దతుగా పోస్టులు పెట్టడాన్ని యూదు వ్యతిరేక చర్యలుగా పరిగణిస్తామని యూఎససీఐఎస్ తేల్చిచెప్పింది. యూదు వ్యతిరేక ఉగ్రవాదాన్ని, ఆ తీవ్రవాద సంస్థల కార్యకలాపాలను సమర్థించడం, ప్రోత్సహించడం, వాటికి మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ప్రతికూల అంశాలుగా పరిగణిస్తామని, దీనికి తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. గత కొన్ని వారాలుగా ట్రంప్ ప్రభుత్వం అమెరికాలోని వందలాది మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసిన నేపథ్యంలో తాజా ప్రకటన వెలువడింది.

**డీఎస్-160 ఫాం సమర్పిస్తేనే వీసా ఇంటర్వ్యూ**

అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసేవారు ఇకపై ఇంటర్వ్యూ స్లాట్ బుక్ చేసుకోవడానికి ముందే డీఎస్-160 ఫాం తప్పనిసరిగా సమర్పించాలి. ఈమేరకు ఆన్‌లైన్ ఫాం, షెడ్యూల్ ప్రక్రియలో అమెరికా విదేశాంగ శాఖ మార్పులు చేసింది. గతంలో దరఖాస్తుదారులు ఫాం సమర్పించడానికి ముందే స్లాట్ బుక్ చేసుకొనే అవకాశం ఉండేది. ఇది కొన్నిసార్లు దరఖాస్తు ప్రాసెసింగ్‌లో జాప్యానికి కారణమవుతోంది. దీంతో తాజా నిర్ణయంతీసుకున్నారు.

**అణు కార్యక్రమం విరమించుకోకుంటే సైనిక చర్య : ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక**

వాషింగ్టన్: అణ్వస్త్రాలను సమకూర్చుకోవాలనే ఆలోచనను విరమించుకోకపోతే సైనిక చర్య తప్పదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌ను హెచ్చరించారు. సైనిక చర్యలో ఇజ్రాయెల్ కూడా పాల్గొంటుందన్నారు. శనివారం ఒమన్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రత్యక్ష చర్చలకు ఒప్పుకోబోమని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇప్పటికే తేల్చి చెప్పగా, జరగాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు.

# విద్యార్థి వీసా రద్దయితే ఇంటికేనా

కబురు న్యూస్, ఇంటర్నెట్ డెస్క్, ఏప్రిల్ 12.

అకస్మాత్తుగా వీసా రద్దు కావడం వల్ల పలువురు భారతీయ విద్యార్థులు స్వీయ బహిష్కరణకు గురవుతున్నారు. ఈ పరిస్థితిలో వారికి న్యాయ సహాయం కోసం ఇమిగ్రేషన్ లాయర్ల సంఘం సూచనలు జారీ చేసింది 15 రోజుల్లో వెళ్లిపోవాలని నిబంధన అయోమయంలో భారత విద్యార్థులు వర్సిటీలు, న్యాయవాదుల మద్దతుతో కొంతమేర ఉపశమనం.గ్రీన్‌కార్డులు రద్దవుతున్నాయి. తాత్కాలిక వర్క్ వీసాలపై కత్తి వేలాడుతోంది... ఏఐ సాంకేతికతను వినియోగించి మరీ విద్యార్థులను దేశం నుంచి బహిష్కరిస్తున్నారు.. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న చాలామంది భారతీయుల పరిస్థితి ఇదే. దీనికితోడు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డారని.. డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఇలా చిన్నచిన్న సాకులతోనూ భారత్ సహా పలువురు అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను ట్రంప్ సర్కార్ రద్దు చేస్తోంది. వీరంతా వీసా రద్దయిన 15రోజుల్లోగా స్వీయ బహిష్కరణ కింద సీబీపీ యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని, స్వదేశాలకు తిరిగి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో అమెరికా చట్టాలు ఏం చెబుతున్నాయో బాధిత విద్యార్థులకు ఇమిగ్రేషన్ నిపుణులు సూచిస్తున్నారు.లి

**అమెరికాలో మనోళ్లే అధికం**

అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్‌కు చెందినవారే అత్యధికం. 2023-24లో అమెరికాలో 11,26,690 మం ది విదేశీ విద్యార్థులు ఉన్నారు. వీరిద్వారా ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు 43.8 బిలియన్ డాలర్ల ఆదాయం లభించడంతో పాటు 3,78,000 ఉద్యోగాల కల్పన జరిగింది. 2024 నవంబరునాటికి అమెరికాలోని చైనా విద్యార్థుల సంఖ్యను భారత్ అధిగమించింది. అయితే 2023తో పోలిస్తే 2024లో భారత విద్యార్థులకు ఆమోదించిన వీసాల సంఖ్య 34శాతం తక్కువ. ఇప్పుడు కాలేజీల్లో చదివే విద్యార్థుల వీసాలను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. వలసదారుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరితో విద్యార్థి వీసాలను అధికారులు రద్దు చేస్తున్నారు. దీంతో లక్షలాది మంది భారత విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాలస్తీనాకు మద్దతుగా క్యాంపస్‌ల్లో చేపట్టిన ఆందోళనలకు మద్దతు పలికారన్న ఆరోపణలపై ఇటీవల కొందరు విదేశీ విద్యార్థులను దేశంనుంచి బహిష్కరించారు. ఇప్పుడీ నిరసనలతో ఏ సంబంధంలేకున్నా వీసాలు రద్దు చేస్తున్నారు. ఈ జాబితాలో హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, మిచిగాన్, ఒహియో తదితర ప్రతిష్ఠాత్మక వర్సిటీలు, కాలేజీలున్నాయి.

**ఇమిగ్రేషన్ లాయర్ల సంఘం నోట్**

అకస్మాత్తుగా వీసా రద్దవడంతో పలువురు భారతీయ విద్యార్థులు స్వీయ బహిష్కరణకు గురవుతున్నారు. దీంతో బాధితులు న్యాయ సహాయం పొందాలని పలు విద్యాసంస్థలు సూచిస్తున్నాయి. 'అంతర్జాతీయ విద్యార్థులపై ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు'అనే అంశంపై అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్ల సంఘం ఇటీవల ఓనోట్ విడుదల చేసింది. అందులో స్టూడెంట్ అండ్ ఎక్స్‌చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సెవిస్) రికార్డు తొలగింపు అంశంలో విదేశీ విద్యార్థులు ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అవకాశాలు న్నాయో వివరించింది. ఇక వీసా రద్దైన సమయంలో విద్యార్థులు ఏ ఉద్యోగం చేయడం, ఇంటర్న్‌షిప్‌లో, విద్యాసంబంధమైన ప్రాక్టికల్స్ శిక్షణలో పాల్గొనడం కుదరదు. ఎస్ఈవీఐఎస్ రికార్డును పునరుద్ధరణకు నిరాకరించిన సందర్భంలో దానిపై సమీక్షించే అధికారం ఇమిగ్రేషన్ న్యాయమూర్తులకు కూడా ఉండదు. విద్యార్థి వీసా రద్దయితే వారు స్వదేశానికి తిరిగి వెళ్లిపోవడానికి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయడానికే అమెరికాలో ఉండటానికి అనుమతి లభిస్తుంది. అయితే తమపై ఉన్న కేసును సవాల్ చేసే హక్కు, సొంత ఖర్చులతో న్యాయ నిపుణులను నియమించుకొని కోర్టులో పోరాడే హక్కు వారికి ఉంటుంది. ఇక భారత విద్యార్థులు, దరఖాస్తుదారులకు ఇమిగ్రేషన్.కామ్ మేనేజింగ్ అటార్నీ రాజీవ్ ఖన్నా మార్గదర్శకాలు జారీ చేశారు. విద్యార్థులు తమ ఈమెయిల్‌ను తాజా అప్‌డేట్ల కోసం నిరంతరం పర్యవేక్షించాలని, విద్యాసంస్థలో వారి అడ్మిషన్, అకడమిక్ స్టేట స్ రికార్డులు వెంట ఉంచుకోవాలన్నారు. వర్సిటీలు, ఇమిగ్రేషన్ న్యాయవాదుల మద్దతు అమెరికాలోని చాలామంది భారత విద్యార్థులకు ఉపశమనం కలిగే అవకాశం ఉంది.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోటోను బహుకరించిన చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరి శ్రీకాంత్

జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ శనివారం రోజున రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఫోటోను బహుకరించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పద్మశాలీలు సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య యువజన విభాగం నాయకులు పరిమళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు





# నా స్థానంలో ఆమెను తీసుకోవడం నాకేం నచ్చలేదు - హీరోయిన్ అసహనం

కబురు సినిమా ఏప్రిల్ 12:
నటుడు ఆయుష్మాన్ ఖురానా , నటి నుష్రత్ బరుచా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'డ్రీమ్ గర్ల్'. ఈ సినిమాతోనే నుష్రత్ కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్నారు. దీనికి సీక్వెల్‌గా రూపొందిన 'డ్రీమ్ గర్ల్ 2' )లో హీరోయిన్‌గా తనకి బదులు నటి అనన్య పాండేను ఎంచుకోవడంపై తాజాగా నుష్రత్ స్పందించారు. తన స్థానంలో మరో నటిని ఎంపికి చేయడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. టీమ్ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు."టీమ్ నిర్ణయం నన్నెంతో బాధించింది. తొలి భాగంలో నటించిన నటీనటులందరూ సీక్వెల్‌లోనూ యాక్ట్ చేశారు. కేవలం హీరోయిన్ పాత్రలోనే నాకు బదులు వేరే నటిని తీసుకున్నారు. ఈ విషయాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోయా. అలా అని టీమ్‌తో నేనేమీ యుద్ధం చేయలేదు. ఎందుకంటే, ఆ రోల్ నేనే చేస్తానని పోరాటం చేసినంత మాత్రాన పరిస్థితులు ఏమీ మారవు కదా. ఒకవేళ నన్ను ఎందుకు తీసుకోవడం లేదని అడిగితే.. తమకు నేను అవసరం లేదని వాళ్లు సమాధానం చెబుతారు. వాళ్లు ఏం చెబుతారో కూడా నాకు తెలిసినప్పుడు ప్రశ్నించి ఏం లాభం. అందుకే ఈ విషయంపై నేను ఎవరితోనూ మాట్లాడలేదు. ఏది ఏమైనా తమ సినిమాలో ఎవరిని పెట్టుకోవాలి? ఎవరిని తీసుకోకూడదు? అనేది పూర్తిగా మేకర్స్‌పై ఆధారపడి ఉంటుంది. వాళ్ల ఇష్టాన్ని మనం ప్రశ్నించడానికి లేదు కదా" అని నుష్రత్ బదులిచ్చారు.ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే నటించిన 'డ్రీమ్ గర్ల్ 2' 2023లో విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. సీక్వెల్‌లో అనన్యని ఎంపిక చేసుకోవడంపై గతంలో ఆయుష్మాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "స్క్రిప్ట్‌కు అనుగుణంగానే ఆమెను ఈ కథలోకి తీసుకున్నాం. పార్ట్ 1తో పోలిస్తే సీక్వెల్‌లో హీరోయిన్ రోల్ చాలా సరదాగా ఉంటుంది. ఆ పాత్రకు ఆమె అయితేనే న్యాయం చేయగలదని మేకర్స్ భావించారు" అని తెలిపారు.



# మేరే దిల్‌రూబా

కబురు సినిమా ఏప్రిల్ 12:
ఈ మధ్యకాలంలో 'వా నువ్వు కావాలయ్యా', 'ఆజ్ కీ రాత్' లాంటి పాటలతో కుర్రకారుని ఉర్రూతలూగిస్తున్నే.. మరోవైపు 'ఓదెల 2' లాంటి శక్తిమంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది కథానాయిక తమన్నా. ఇప్పుడామె మరో ప్రత్యేక గీతంతో మురిపించనుంది. బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రెడ్ 2'. రాజ్‌కుమార్ గుప్తా దీన్ని తెరకెక్కిస్తున్నారు. మే 1న విడుదల కానుందీ చిత్రం. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా ఈ సినిమాలోని ప్రత్యేక గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. 'మేరే దిల్‌రూబా.. మేరే నషా..' అంటూ సాగుతున్న ఈ పాటలో తమన్నా తన స్టెప్పులతో సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ గీతాన్ని జాస్మిన్ సాండ్లాస్, సాచెట్ టాండన్ ఆలపించారు. రితేశ్ దేశ్‌ముఖ్, వాణీ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అనుకున్న సమయానికే 'వీరమల్లు'


పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్, బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషించారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం.రత్నం సమర్పకులు. ఈ చిత్రం మే 9న రానుంది. రీరికార్డింగ్, డబ్బింగ్, విజువల్ ఎఫెక్ట్‌కి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నట్లు సినీ వర్గాలు తెలిపాయి. "మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే విప్లవం లాంటి కథ ఇది. చారిత్రక యోధుడు వీరమల్లుగా పవన్‌కల్యాణ్ నటిస్తున్నారు. కరోనాతోపాటు, పవన్‌కల్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ ఎ.ఎం.జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతల్ని చేపట్టి రాజీపడకుండా చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. అనుకున్న సమయానికే ఈ సినిమాని తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం"ని సినీ వర్గాలు స్పష్టం చేశాయి



# 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. ఎంతో ఆనందంగా ఉంది: ప్రియా ప్రకాశ్ వారియర్

కబురు సినిమా ఏప్రిల్ 12:
అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' . ఇందులో నిత్య పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు నటి ప్రియా ప్రకాశ్ వారియర్ . ఆమె పాత్రకు ముఖ్యంగా 'తొట్టు తొట్టు' పాటలో డ్యాన్స్‌కు విశేష స్పందన వస్తోంది. దీనిపై ప్రియా ప్రకాశ్ వారియర్ ఆనందం వ్యక్తంచేశారు. సినీప్రియుల నుంచి వస్తోన్న రియాక్షన్స్ చూస్తుంటే సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తాను ఎంతగానో అభిమానించే అజిత్ చిత్రంలో భాగం కావడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు.'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రీకరణ సమయంలో దిగిన పలు ఫొటోలను ఆమె సోషల్‌మీడియా వేదికగా షేర్ చేశారు. "ఎక్కడ ప్రారంభించాలో తెలియడం లేదు. నా ఆనందాన్ని మీతో పంచుకోవాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నా. అజిత్ సర్.. మీరంటే నాకెంత అభిమానమో చెప్పడానికి మాటలు సరిపోవడం లేదు. ఫస్ట్ డే నుంచి షూట్ చివరి రోజు వరకూ మీరెంతో సపోర్ట్ చేశారు. నేను కూడా టీమ్‌లో భాగమేననే భావన కలిగించేలా ధైర్యం చెప్పారు. సెట్‌లో ఎవరూ ఇబ్బందిపడకుండా ఉండేలా మీరు అందరితో కలివిడిగా ఉండేవారు. షిప్‌లో షూట్ చేసిన రోజులను నేను ఎప్పటికీ మర్చిపోలేను. మనమంతా కలిసి భోజనం చేయడం.. సరదాగా జోకులు వేసుకోవడం.. ఎంతో నచ్చింది. మీలాంటి మంచి వ్యక్తిని ఎప్పుడూ కలవలేదు. కుటుంబం, కార్లు, రేస్, ట్రావెలింగ్ గురించి మాట్లాడేటప్పుడు మీ కళ్లలో కనిపించే ఆ మెరుపు అందరినీ ఆకర్షిస్తుంది. వృత్తిపై మీకున్న నిబద్ధత, సహనం, నాలాంటి ఎంతోమంది కొత్తతరం నటీనటులకు స్ఫూర్తి. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే లక్షణాన్ని మీ నుంచి నేర్చుకున్నా. 'తుట్టు తుట్టు' పాటలో మీతో కలిసి వర్క్ చేయడం నాకెంతో ప్రత్యేకంగా అనిపించింది" అని ఆమె రాసుకొచ్చారు.'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. అజిత్ నటన, మాస్ ఎలివేషన్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. త్రిష ఈ చిత్రంలో కథానాయికగా నటించారు. అర్జున్ దాస్ విలన్‌గా కనిపించారు.

# కేన్స్‌లో 'జాన్వీ' చిత్రం





కబురు సినిమా ఏప్రిల్ 12:
'ధడక్' సినిమాలో ప్రేమికులుగా కనిపించి హిట్ జోడీ అనిపించుకున్నారు బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ , ఇషాన్ ఖట్టర్. ఈ విజయవంతమైన కలయికలో రాబోతున్న చిత్రం 'హోమ్ బౌండ్' . నీరజ్ ఘైవాన్ దీన్ని తెరకెక్కించారు. విశాల్ జెత్వా కీలక పాత్ర పోషించారు. కరణ్ జోహార్ నిర్మించారు. తాజాగా ఈ చిత్రం ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైనట్లు తెలిపింది చిత్రబృందం. మే 13నుంచి 24వరకు జరగనున్న ఈ వేడుకలో 'అన్ సర్టెన్ రిగార్డ్' విభాగంలో ఈ చిత్రం ప్రదర్శితం కానుంది. ఈ విభాగంలో వివిధ దేశాలకు చెందిన 15 చిత్రాలు ప్రదర్శితం కానున్నాయి. ఈ సందర్భంగా ఈ విషయంపై ఆనందం వ్యక్తం చేస్తూ నిర్మాత కరణ్ జోహార్ ఓ పోస్ట్ పెట్టారు."భారతీయ సినిమా శక్తికి నిదర్శనం 'హోమ్‌బౌండ్' చిత్రం. మన దేశ కథల గొప్పతనం ప్రపంచానికి తెలుస్తోంది. ఈ సినిమాతో మరోసారి కేన్స్ చిత్రోత్సవాల్లో అడుగుపెట్టబోతున్న దర్శకుడు నీరజ్‌కు అభినందనలు" అని పేర్కొన్నారు. "భారతీయ సినిమా ప్రపంచాన్ని ఆకర్షించే క్షణమిది. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మన భారతీయ సినిమా సందడి చేయడానికి సిద్ధమైనందుకు సంతోషంగా ఉంది. ఇది మా బృందానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నా. 'హోమ్‌బౌండ్'ను మీ అందరి ముందు తీసుకురావడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా" అని ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది జాన్వీ కపూర్. హైదరాబాద్‌కు చెందిన దర్శకుడు నీరజ్.. ఇప్పటికే 'మసాన్' అనే సినిమాతో కేన్స్‌లో సందడి చేశారు. ఈ ఏడాది కేన్స్‌కు ఎంపికైన ఏకైక భారతీయ చిత్రం ఆయన తెరకెక్కించిందే కావడం విశేషం.

# 'సారంగపాణి జాతకం' మరోవారం వెనక్కి .. కొత్త విడుదల తేదీ ఇదే..

కబురు సినిమా ఏప్రిల్ 12:
ప్రియదర్శి కథానాయకుడిగా దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న చిత్రం 'సారంగపాణి జాతకం' . రూప కొడువాయూర్ హీరోయిన్. తాజాగా ఈ సినిమా మరోసారి వాయిదా పడింది. ఏప్రిల్ 18న విడుదల కావాల్సిన ఈ సినిమా ఏప్రిల్ 25న రానున్నట్లు తెలుపుతూ టీమ్ పోస్టర్ విడుదల చేసింది. 'అన్ని వయసుల వారిని అలరించే అచ్చమైన తెలుగు సినిమా' అని తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. గతేడాది డిసెంబర్ 24న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 18కు వాయిదా వేశారు. తాజాగా మరో వారం వెనక్కి వెళ్తున్నట్లు తెలిపారు.మనిషి భవిష్యత్తు అతడి చేతి రేఖల్లో ఉంటుందా? లేక అతడి చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానంగా రూపొందుతున్న చిత్రమిది. తన నమ్మకాలు, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడిన ఓ యువకుడి కథతో తెరకెక్కుతోంది.




Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com